ANDHRA JYOTI, VIJAYAWADA. Regd No H. 543

122899

ఆంధ్రజ్యోతి

ఉదయం

★★★ Telephones 74212. 7434

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	విజెంటద్వారా రు.పై.	పోస్టుద్వారా రు.పై.
ఒక మహానికి	4-88	5-60
మూడు మహాలకు	14-50	16-50
ఆరు మహాలకు	29-00	33-00
సంవత్సరానికి	58-00	66-00

సర్క్యులేషన్ మేనేజర్, "ఆంధ్రజ్యోతి" పో. బా. నెం. 712 - విజయవాడ - 10.

సంపుటి 14
సంచిక 48

విజయవాడ, ఆగస్టు 18, 1973 శనివారం

4 పేజీలు
16 పైసలు

కంచి, ధర్మవరం, బెంగుళూరు, బెనారస్ వెండిజరీ, అసలు పట్టుచీరలకు
అన్ని రకముల చేనేత వస్త్రములకు
నేడే మీకు కావలసిన రకములు
పశ్చిమ గోదావరి జిల్లా మా స్టాకిస్టుల వద్ద గాని, భీమవరం మా బ్రాంచిలో పాపునందుగాని ఎన్నుకొనండి.
గొల్లు వెంకన్న & కో,
భీమవరం టౌన్ - ఫోను నెం. 274

మిల్లర్ల నుంచి బియ్యం లెవీ 33.66 శాతానికి తగ్గింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 17—

మిల్లర్లనుంచి బియ్యం లెవీని 33⅓ శాతానికి తగ్గించినట్టు రాష్ట్ర ప్రభుత్వం నేడు ప్రకటించింది. ఇది వచ్చే అక్టోబర్ ఆఖరువరకు అమలులో వుంటుంది.

రాష్ట్ర గవర్నర్ సలహాదారు శ్రీ వి. కె. రావు నేడు పత్రికలవారితో మాట్లాడుతూ, ఈ నిర్ణయంవల్ల వ్యేద్ధ మా ర్కెట్ లో బియ్యం పరిస్థితి మెరుగుపడవచ్చునని చెప్పారు. అయితే, దీనివల్ల రేషన్ దుకాణాలకు బియ్యం సరఫరాలో ఎట్టిమార్పు రాదని ఆయన అన్నారు.

ఇప్పటివరకు కొన్ని జిల్లాలలో 75శాతం లెవీ మరికొన్ని జిల్లాలలో 50 శాతం లెవీ వుండేది.

ఆయన కొన్ని ప్రశ్నలకు జవాబిస్తూ, 3.5 లక్షల టన్నుల బియ్యం పేరకంలో లున్నదనీ, ప్రభుత్వ లక్ష్యంకాగా గత సంవత్సర ఒకటవ తేదీనుంచి మూడు లక్షల టన్నులకు పైగా బియ్యాన్ని పేరకించినట్టు శ్రీ రావు తెలియజేశారు. కొత్తపంట వచ్చే వరకు ఎక్కువ ప్రొక్యూర్‌మెంట్‌కు అవకాశంలేదని ఆయన తెలియజేశారు.

మార్కెట్‌లోకి ఎక్కువ బియ్యం రావడంతో ధరలు తగ్గగలవని ప్రభుత్వం ఆశిస్తున్నట్టు శ్రీ రావు పేర్కొన్నారు.

గోధుమ కోటా తగింపు

రేషన్ కార్డులపై ఇచ్చే గోధుమ కోటా తగ్గించడానికి కారణం రాష్ట్రానికి గోధుమ కోటాయింపులో కోత అని ఆయన అన్నారు. ఈ కోతను రద్దుచేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్టు శ్రీ వి. కె. రావు వెల్లడి చారు.

ఇంట నగరాలలో కిరోసిన్ కొరతలేదని, అవసరమైనదానికంటే ఎక్కువ కిరోసిన్‌ను విడుదల చేస్తున్నామని ఆయన తెలియజేశారు.

న్యూఢిల్లీ చర్చలపట్ల హక్సార్ ఆశాభావం

ఢాకా, ఆగస్టు 17— న్యూఢిల్లీలో రేపు ప్రారంభం కానున్న ఇండో - పాకిస్తాన్ చర్చలు పరస్పరం సంతృప్తికరంగా వుండగలవని తాను ఆశిస్తున్నట్టు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ప్రత్యేక దూత శ్రీ పి. ఎన్. హక్సార్ వేడిక్కుడి చెప్పారు.

బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి డాక్టర్ కమాల్ హుస్సేన్‌తో తుదివర్చలు జరిపిన తర్వాత పత్రికలవారితో మాట్లాడుతూ, బంగ్లాదేశ్ నాయకులతో తన చర్చలు పరస్పరమైనవని తెలియజేశారు.

ఈ తుది సంప్రదింపులు దాదాపు మూడు గంటలపాటు జరిగాయి.

రేపు ఢిల్లీలో జరగనున్న ఇండో-పాక్ చర్చలలో ఇండియా అవలంబించవలసిన వైఖరి గురించి వీరు చర్చించారు.

పాకిస్తాన్ ప్రతినిధివర్గం విద్యాబాహ్యగ పరిధాన్ని అవలంబించినప్పటికీ 1971 యుద్ధంవల్ల ఉత్పన్నమైన మానవతా సమస్యలు గత ఏప్రిల్ 17వ తేదీన ఇండియా బంగ్లాదేశ్‌ల విడుదలచేసిన సంయుక్త ప్రకటన పరిధిలో పరిష్కారం కనుగొనవచ్చునన్న అభిప్రాయాన్ని శ్రీ హక్సార్ వ్యక్తీకరించారు.

పరస్పరం పరిష్కరించుకొనాలని తాను కోరుకున్నట్టు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీకి పాకిస్తాన్ ప్రధాని భుట్టో పంపిన సందేశం గురించి ప్రస్తావిస్తూ" ఈ సందేశానికి అనుగుణంగా ఇండియా, బంగ్లాదేశ్‌లో ఉన్నదానికి పాకిస్తాన్ ప్రతినిధివర్గం ప్రయత్నించగలదని ఆశిస్తున్నాను."అని హక్సార్ అన్నారు.

ఢాకాలో శ్రీ హక్సార్ తుది సంభాషణలు

ఢాకా, ఆగస్టు 17— ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ప్రత్యేక దూత శ్రీ పి.ఎన్. హక్సార్ నేటి ఉదయం బంగ్లాదేశ్ విదేశాంగమంత్రి డాక్టర్ కమాల్ హుస్సేన్‌తో తుది చర్చలు ప్రారంభించారు.

రేపు ఢిల్లీలో జరగనున్న ఇండో-పాకిస్తాన్ అధికారస్థాయి సంప్రదింపులకు సన్నాహకర్యాగా ఈ చర్చలు జరుగుతున్నాయి

శ్రీ హక్సార్ జరిపిస్తున్న ప్రదక్షిణలో భాగంగా నేటి ఉదయం 8-00 గంటలకు ఈ సంప్రదింపులు ప్రారంభమైనాయి.

బంగ్లాదేశ్‌లో భారత హైకమిషనర్ శ్రీ సమీముద్దిన్, డిప్యూటీ హైకమిషనర్ శ్రీ దీక్షిత్ భారత విదేశాంగ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ కె. పి. ఎస్. మీనన్, ఢిల్లీలోని బంగ్లాదేశ్ హైకమిషనర్ డాక్టర్ ఎ.ఆర్. మల్లిక్, విదేశాంగ శాఖ కార్యదర్శి ఎనయత్ కరీమ్ ప్రభృతులు కూడా ఈ సమావేశానికి హాజరైనారు.

రాష్ట్ర గవర్నర్ సలహాదారు శ్రీ వి. కె. రావు ప్రకటన

"ఆంధ్రసమస్యపై చర్చలు సున్నితదశకు చేరాయి"

లోకసభలో కేంద్రమంత్రి శ్రీ పంత్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 17— ఆంధ్ర సమస్యపై చర్చలు "సున్నిత" దశకు చేరుకున్నాయని చెప్పి దాదా "కొద్దికాలం" మాత్రమే రాష్ట్రపరిపాలన వుండవలసి వుందని హోమ్ శాఖ పేట మంత్రి శ్రీ కె. సి. పంత్ నేడు లోకసభలో వ్యక్తం చేశారు.

ఒకరకమైన ఏకాభిప్రాయానికి రావడం జరుగుతున్నదని. ఒప్పందం పరిధిని పెంచడానికి కూడా ప్రయత్నిస్తున్నామని ఆయన చెప్పారు.

సెప్టెంబరు 1వ తేదీ నుంచి మరి ఆరు నెలలపాటు ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలన కొనసాగించుకు అనుమతికోరే తీర్మానంపై చర్చకు సమాధానం చెబుతూ శ్రీ పంత్ ఈ వివరం చెప్పారు.

అయితే, పరిష్కారం ఎప్పుడు జరుగుతుందని నిర్దిష్టంగా చెప్పడం కష్టమని ఆయన అన్నారు.

ఈ విషయాలపై కాల పరిమితి పెడ్డం లేదన్నారు.

పార్టీపైపంత కొందరిలో రాష్ట్రంలో

(మిగతా 2వ పేజీలో)

పెద్ద ఓడరేవులలో 155 సార్లు సమ్మెలు

గత మూడేళ్ళలో జరిగినట్టు లోకసభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 17— దేశంలోని ప్రధానమైన ఓడరేవులలో కడచిన మూడేళ్లుగా 1973 జూన్ 30వ తేదీవరకు పోర్టు డాక్ కార్మికులు 155 సార్లు సమ్మె జరిపారు. వీరి పరిస్థితులు మెరుగుపరచాలని, అధిక బోనస్ చెల్లించాలని ఈ కార్మికులు కోరారు.

పైవివరాలను కేంద్ర కార్మిక శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ జి. వెంకటస్వామి నిన్న లోకసభలో లిఖిత పూర్వకంగా జవాబిస్తూ తెలిపారు.

మరొక ప్రశ్నకు ఆయన జవాబిస్తూ, విశాఖపట్నం హార్బర్ డాక్ వర్కర్స్ జూన్ 7వ తేదీనుంచి సమ్మె చేయగలమని నోటీసు ఇచ్చినట్టు తెలిపారు. వారి కోరికల గురించి విశాఖ డాక్ లేబర్ బోర్డు పరిశీలిస్తున్నట్టు మంత్రి చెప్పారు.

లోకం తీరు

"పది క్వింటాళ్ళపైనే సరుకువుంది. పట్టుకుంటారేమో?"

"నీ మొహం! అందులో రాళ్ళు. మన్ను మూడు క్వింటాళ్ళపైనవుంది. ఎలా పట్టుకుంటారు?"

విద్యుచ్ఛక్తి వినియోగంపై ఆంక్షలు పూర్తిగా రద్దు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 17—

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి వినియోగంపై ఆంక్షలను పూర్తిగా రద్దుచేసినట్టు రాష్ట్ర గవర్నర్ మర్రి చెన్నారెడ్డి సలహాదారు శ్రీ హెచ్. వి. వరీన్ నేడు ప్రకటించారు. ఇది వెంటనే అమలులోకి వస్తుంది

పరిశ్రమలలో విద్యుచ్ఛక్తి పూర్తి వినియోగంపై విధించిన కొన్ని ఆంక్షలు మరికొంతకాలం కొనసాగించవలసి ఆయన అన్నారు. రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి పరిస్థితిని ప్రభుత్వం తరచు సమీక్షిస్తున్నదనీ; మరికొంత వర్షాలు పడినపక్షంలో 10, 12 రోజులలో ఈ ఆంక్షలను కూడా రద్దుచేయగలమని శ్రీ వరీన్ వివరించారు.

జంటనగరాలలో మంచినీటి సరఫరా

జంటనగరాలలో మంచినీటి సరఫరా పరిస్థితి గురించి అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, హిమాయత్ సాగర్, మంజీరాలలో నీటిమట్టం సంతృప్తికరంగా వున్నదనీ, అయితే, ఉస్మాన్‌సాగర్‌లో నీటిమట్టం కడచిన ఎడాది ఆగస్టు నెలలో నీటిమట్టం కంటే ఎనిమిది అడుగులు తక్కువగా వున్నదని ఆయన తెలియజేశారు

ఈ వర్షాలు ఇలాగే కొనసాగిన పక్షంలో నీటిమట్టం పెరగవచ్చునని. మంచినీటి సరఫరాపై కూడా అంక్షలు తొలగించవలసి ఆయన పేర్కొన్నారు.

కడప పోలీసు కాల్పులపై నివేదిక

గత మార్చి 23వ తేదీన కడపలో జరిగిన పోలీసు కాల్పులపై జస్టిస్ కె. మాధవరెడ్డి సమర్పించిన నివేదిక ప్రభుత్వ పరిశీలనలో కలదని శ్రీ వరీన్ చెప్పారు.

ఆ జిల్లా కలెక్టరు బదిలీకి, ఆ నివేదికకు ఎట్టి సంబంధంలేదని ఆయన ఒక ప్రశ్నకు జవాబుచెప్పారు.

విద్యార్థులపై కేసులు ఉపసంహరణ

ఇటీవల జరిగిన ఆంధ్ర ఆందోళన సందర్భంలో విద్యార్థులపై పెట్టిన కేసులలో మాటికి 85 వంతుల కేసులను ప్రభుత్వం ఉపసంహరించుకున్నట్టు గవర్నర్ సలహాదారు పేర్కొన్నారు.

కడపలో హరిజనుల గృహ దహనాల కేసు

కడపలో హరిజనుల ఇళ్ళను తగులబెట్టిన కేసులో ఇప్పటివరకు పోలీసులు అరెస్టుచేశారని. ఈ కేసులో మొత్తం 15 మంది అనుమానితులు కలరని శ్రీ వరీన్ చెప్పారు.

అమ్మం పోలీసు మానవరింపెండెంట్ ఇంటి ఆవరణలో ఒక బాంబు పరిణించి పట్టు వచ్చిన వార్తల గురించి ప్రశ్నించగా, ఈ విషయం స్పెషల్ ఆఫీసర్ దర్యాప్తులో తేలదని శ్రీ వరీన్ సమాధానమిచ్చారు.

1973 ఆగస్టు 18 శనివారం	1973 ఆగస్టు 19 ఆదివారం
శ్రీప్రమాదీచ నామ సంవత్సర శ్రావణ బహుళ పంచమి: ఉ॥ 7_20 రేవతి: రా॥ 2_57 వర్జ్యం: మ॥ 3_04 నుంచి 4_39 వరకు	శ్రీప్రమాదీచ నామ సంవత్సర శ్రావణ బహుళ షష్ఠమి: ఉ॥ 6_13 అశ్వని: తె॥4_51 అశ్వని: రా॥ 2_13 వర్జ్యం: ఉ॥ 10_20 నుంచి 11_53 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

జాతీయ సంక్షోభం

స్వాతంత్ర్య సిద్ధి తర్వాత మన దేశం ఎన్ని గండాలను గడిచి గట్టెక్కలేదు? స్వాతంత్ర్యం పొందిన తొలి రోజులలోనే లక్షలాది కాందిశీకుల మహాప్రవాహం తాకిడికి తట్టుకొని నిలవవలసి వచ్చింది. అట్టిదే మరొక తాకిడి ఇటీవల బంగ్లాదేశ్ విమోచనోద్యమ సమయంలో మనకు తగిలింది. దాన్ని సయితం జయప్రదంగా ఎదుర్కొన్నాము. ఈ రెండింటికి మధ్యకాలంలో చైనానుంచి, పాకిస్తాన్ నుంచి మనకు ప్రమాదాలు సంఘటిల్లగా, వాటిని కూడా మనం ఎదుర్కొని తట్టుకొన్నాము.

అయితే, అవన్నీ ఒక ఎత్తు, నేడు మనం ఒక జాతిగా ఎదుర్కొంటున్న మహాసంక్షోభం ఒకఎత్తు. ఇంతకు ముందు మనం ఎదుర్కొన్నవన్నీ దేశం వెలుపలినుంచి మనకు తటస్థించిన సంక్షోభాలు. నేటి సంక్షోభం అంతరంగికమైనది. ఈ సంక్షోభం దేశం లోపలే పుట్టి, దేశం లోపలినుంచే మనలను ముప్పిరిగొంటున్నది. ఈనాటి మన శత్రువులు దేశం వెలుపలినుంచి కాక, దేశం లోపలినుంచే మనలను ఎదుర్కొంటున్నారు.

రోజు రోజుకు పెరిగిపోతున్న ధరలు, దాదాపు ప్రతి నిత్య జీవితావసర వస్తువుకు కొరత, పెనుభూతంవలె విజృంభిస్తున్న ఇన్ ఫ్లేషన్, పారిశ్రామికంగా, వ్యావసాయికంగా ఉత్పత్తి తగ్గుదల, నిరుద్యోగం, జాతి మూలగులను పీల్చివేస్తున్న అవినీతి, అలసత, అసమర్థత, నిరాశ, నిస్పృహ—ఇవే ఈనాడు మన శత్రువులు.

కడచిన ఇరవై ఆరేళ్ళలో బాహ్యప్రమాదాలను ఎదుర్కొనడంలో భారత జాతి ఒకే త్రాటిపై, ఒకే వ్యక్తివలె, దీక్షదక్షతలతో విలసిల్లింది. కాని, ఈనాడు ఈ అంతః ప్రమాదాలను ఎదుర్కొనడంలో ఆ ఐకమత్యాన్ని, ఆ దీక్ష దక్షతలను ప్రదర్శించలేకపోతున్నది. ఇదే నేడు మన జాతీయ సంక్షోభానికి కారణం.

సమ్మెలు, ప్రదర్శనలు, హర్తాళ్లు, బంద్‌లు—ఇవి ఇటీవల మన జాతీయ జీవితంలో ప్రధానాంశాలుగా పరిణమిస్తున్నాయి. వీటివల్ల తాత్కాలికంగా ఎట్టి ప్రయోజనాలు సమకూరినా, అసలు సమస్యను పరిష్కరించడానికి ఇవి ఎన్నడు సాధనాలు కాజాలవు. అంతకంతకు ఉత్పత్తిని అధికం చేయడం తక్షణ జాతీయావసరమైన సమయంలో వీటివల్ల అందుకు విఘాతం కలగడంతప్ప వేరు ప్రయోజనం లేదు. కనుకనే మొన్న రాష్ట్రపతి తమ స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో సమ్మెలకు కనీసం మూడేళ్ళపాటు స్వస్తి చెప్పడం అవసరమని ఉద్బోధించారు.

అయితే, ఇదే సమయంలో, ఇట్టి సమ్మెలకు, బంద్‌లకు అవసరంలేని వాతావరణాన్ని సృష్టించడం ప్రభుత్వం బాధ్యత. సమ్మెలు, బంద్‌లు ప్రజల నిరాశా నిస్పృహలకు చిహ్నాలు: ప్రభుత్వపు దీక్ష దక్షతలపట్ల అవిశ్వాసానికి సంకేతాలు. ఈ నిరాశా నిస్పృహలను, అవిశ్వాసాన్ని తొలగించవలసిన బాధ్యత ప్రభుత్వానిది.

ఈ బాధ్యతను ప్రభుత్వం గుర్తించినదనడానికి ఇటీవల రాష్ట్రపతి, ప్రధాని ప్రభృతులు చేస్తున్న ప్రసంగాలు నిదర్శనం. ప్రస్తుతపు దుస్థితిని తొలగించడానికి, ప్రజలకు కనీసపు ఉపశమనాన్ని కలిగించడానికి ఎంతటి కఠిన చర్యలకైనా వెనుకాడబోమని వారు వాగ్దానం చేస్తున్నారు. ఈ వాగ్దానం అమలుకోగల శుభ ఘడియలకోసం దేశం ఎదురు చూస్తున్నది.

ఆంధ్ర బాలిక అపహరణ

బొంబాయిలో వేశ్య గృహంలో పోలీసులు కనుగొన్న వైనం

బొంబాయి, ఆగస్టు 17— సెంట్రల్ బొంబాయిలో ఒక వేశ్యాగృహం నుంచి 18 మంది టీనేజర్ బాలికలను పోలీసులు రక్షించారు.

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఒక మహిళ పిన్న వయస్కురాలు వున్న తన కుమార్తెను అపహరించారని ఫిర్యాదు చేయగా పోలీసులీ దాడి జరిపారు.

ఈ బాలికను నగరంలో మరొక భాగంలో కనుగొన్నారు.

పేదవర్గాలకు ఉపాధి కల్పన కార్యక్రమం

జాతీయ వ్యవసాయ కమిషన్ సిఫారసు

న్యూఢిల్లీ, ఆగస్టు 16— అయిదవ ప్రణాళికా కాలంలో ఆదివాసుల ఉపాధికల్పన కల్పించడానికి నష్టకాదు రైతులకు, వ్యవసాయ కార్మికులకు సమగ్ర కార్యక్రమాలను సిఫారసు చేస్తూ జాతీయ వ్యవసాయ కమిషన్ నేడు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ వక్రుద్దీన్ అలీ అహమ్మదికు బాలుగు తాత్కాలిక నివేదికలను సమర్పించింది.

ఆ నివేదికల సారాంశం నేటి మధ్యాహ్నం పార్లమెంటు ఉభయ సభలకు కూడా సమర్పించారు.

ఆ నివేదికలో సిఫారసు చేసిన నాలుగు కార్యక్రమాల అమలుకు సుమారు 400 కోట్ల రూపాయలు వ్యయం అవుతుందని కమిషన్ చైర్మన్ శ్రీ వాడూరామ్ మీర్దా విలేకరులతో చెప్పారు.

లోకసభ సమావేశం పొడిగింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 17— లోకసభ ప్రస్తుత సమావేశాన్ని మూడురోజులు పొడిగించారు. అయిదవ పంచవర్ష ప్రణాళిక స్వీకారం, స్వభావాలను గురించి చర్చించడానికి ఈ పొడిగింపు అవసరమయింది.

"మూడవ పేకమిటీ నివేదిక నిష్పాక్షికం కాదు"

లోకసభలో అన్నిపక్షాల విమర్శ: సిఫారసులపై త్వరలో నిర్ణయం జరగగలదని చవాన్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 16— మూడవ పే కమిషన్ నివేదికపై నేడు లోకసభలో చర్చ ప్రారంభమైంది. ఆ నివేదిక పక్షపాతంతో కూడి వున్నదని, ఉన్నతాధికారులకు అనుకూలంగా వుందని ప్రతిపక్షసభ్యులు, కాంగ్రెసు సభ్యులు కూడా తీవ్రంగా విమర్శించారు.

ఆ నివేదికలో సిఫారసు చేసిన నాలుగు కార్యక్రమాల అమలుకు సుమారు 400 కోట్ల రూపాయలు వ్యయం అవుతుందని కమిషన్ చైర్మన్ శ్రీ వాడూరామ్ మీర్దా విలేకరులతో చెప్పారు.

నివేదికపై అయిదు గంటలపాటు జరిగిన చర్చకు శ్రీ మదులిమాయే ప్రారంభించారు. పదిహేను సంవత్సరాల క్రితం త్రైపాక్షిక సమావేశంలో ఆమోదించిన విధానాన్ని ప్రభుత్వ ప్రతిపక్షాలకు చెందిన సభ్యులు గుర్తు చేశారు. ఆ సూత్రాల నుంచి వైదొలగారని విమర్శించారు.

ఆర్థికమంత్రి శ్రీ చవాన్ సమాధానం చెబుతూ, క్యాబినెట్ స్థాయిలో నివేదికను పరిశీలించకముందు పార్లమెంటు అభిప్రాయం ప్రభుత్వం తెలుసుకోగోరుతున్నదని చెప్పారు. ఆ నివేదికను కేంద్రమంత్రి వర్గం ఇంకా పరిశీలించవలసివుంది.

ఆ నివేదిక అమలులో అనేక ఇబ్బందులు వున్నాయని, అయినా, ఈ సమస్యను సిబ్బంది నిర్మాణాత్మక సహకార వైఖరితో పరిష్కరించాలని ప్రభుత్వం భావిస్తున్నదని ఆయన చెప్పారు.

సంయుక్త సంప్రతింపుల యంత్రాంగాన్ని రద్దుచేయాలని ఒక సభ్యుడు చేసిన సూచనను ఆర్థిక మంత్రి తోసిపుచ్చారు. ఆ యంత్రాంగాన్ని పటిష్ఠం చేయడం తమ వైఖరి అని ఆయన చెప్పారు.

65 కోట్ల ఖర్చుతో సమగ్ర పథకం

హరిజనులకు ఇళ్ళస్థలాల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన

విజయవాడ, ఆగస్టు 16—హరిజనులు, భూమిలేని పేదలకు ఇళ్ళు, ఇళ్ళస్థలాల సౌకర్యం కలుగజేయడానికి పంపించిన 65 కోట్ల రూపాయల సమగ్రపథకం ఒకటి రాష్ట్ర ప్రభుత్వం పరిశీలనలోవున్నట్టు కృష్ణా జిల్లా కలెక్టరు శ్రీ కె. ఆర్. వేణుగోపాల్ విన్న ఇక్కడ తెలియజేశారు.

ఇక్కడకు సమీపంలో వి యినపాలకుదురులో మాంటిసోరి మహిళ కళాశాల విద్యార్థులు కొత్తగా నిర్మించిన పల్లెల పాఠ్యాలని హరిజనులకు ఇళ్ళస్థలాలకు పట్టాలిస్తూ, రాబోయే ఆరు నెలలలో సమాజంలోని బలహీన వర్గాల ప్రయోజనం నిమిత్తం కృష్ణాజిల్లాలో మరొక పథకం అమలు జరుపనున్నట్టుకూడా ఆయన చెప్పారు. ఈ పథకానికి కోటి రూపాయలు వ్యయం అవుతుందని శ్రీ వేణుగోపాల్ తెలిపారు.

గిరిజనులకు 18 లక్షలు

పదిహేడు గిరిజనులు, షెడ్యూలు కులాల కుటుంబాలకు అప్పులు ఇచ్చే నిమిత్తం 18 లక్షల రూపాయల మేరకు కేటాయించినట్టు ఆయన చెప్పారు.

స్థానిక మాంటిసోరి మహిళా కళాశాలలో విద్యార్థినుల సమక్షంలో ప్రసంగిస్తూ ఆయన పై విషయం తెలిపారు.

శ్రీ వి. కె. కృష్ణమీనన్

న్యూఢిల్లీ, ఆగస్టు 16 — శ్రీ వి. కె. కృష్ణమీనన్‌ను జి. వి అనుమతిలో చేర్చారు. ఆయనకు గుండెపోటు వచ్చింది.

మాజీ రక్షణశాఖ మంత్రి పదిన్నర సంతృప్తికరంగా వుందని, అందోళన అవసరం లేదని అనుమతి అధికారులు అన్నారు.

ఇండియా, బంగ్లాల మధ్య పూర్తి అవగాహన

శనివారంనాడు ఢిల్లీలో జరిగే ఇండో-పాక్ సంప్రతింపులలో ఉమ్మడి వైఖరి

ఢాకా, ఆగస్టు 16— ఇండో-బంగ్లాదేశ్ సంయుక్త ప్రకటన ప్రాతిపదికపై భారత ఉప ఖండంలో మానవతా సమస్యల పరిష్కారం విషయంలో శనివారంనాడు ఢిల్లీలో జరిగే ఇండో-పాకిస్తాన్ సంప్రతింపులలో సంయుక్త వైఖరిపై పూర్తి అవగాహన కుదిరింది.

రెండు రోజులపాటు ఇక్కడి బంగ్లాదేశ్ నాయకులతో చర్చలు జరిపిన ప్రధాని ఇందిరాగాంధి ప్రత్యేక దూత శ్రీ పి. ఎన్. హక్సార్ నేటి సాయంత్రం పత్రికలవారితో మాట్లాడుతూ తాము రేపు ఉభయం న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లేముందు తుదిపూరిగా బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రితో చర్చలు జరపవలసిన అన్నారు.

బంగ్లాదేశ్ ప్రధానితో కూడా శ్రీహక్సార్ చర్చలు జరిపారు.

బంగ్లాదేశ్ ప్రధాని నుంచి తాను అవసరమైన ఆదేశాలను స్వీకరించానని ఆయన అన్నారు.

అవసిగడ్డ వద్ద ఘర్షణలో ఇరువురి మరణం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 16— కృష్ణా జిల్లాలోని అవసిగడ్డ పోలీసుస్టేషన్ పరిధిలో కృష్ణానది వద్ద ఇరువర్గాలకు చెందిన మధ్యాహ్నం జరిగిన పోట్లాటలో కలిగిన గాయాల వల్ల ఇరువురు వ్యక్తులు మృతి చెందినట్టు పోలీసు కార్యాలయానికి అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

వై. వీరరాఘవయ్య, వై. వీరరాఘవయ్య లను గాయాలతో ఆసుపత్రికి తీసుకుపోకుండగా మధ్యలోనే మృతిచెందారు. డి. నరసింహారావు, డి. నాగేశ్వరరావు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

మావోకు అస్వస్థత?

వాషింగ్టన్, ఆగస్టు 17— మావో జేడుంగ్ అనారోగ్యంగా వున్నారని. అయన ఆరోగ్య పరిస్థితి వారాలనుంచి క్షీణిస్తున్నదని అమెరికా గూఢచారి సంస్థ వార్తలవల్ల తెలుస్తున్నది. ఇది ఇలావుండగా చైనా కమ్యూనిస్టు పార్టీపై ఆధిపత్యంకోసం ప్రత్యర్థి వర్గాలవారు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్టు కూడా తెలుస్తున్నది.

75 సంవత్సరాల వయస్కుడైన మావోను ఏడుగురు డాక్టర్లు చికిత్స చేస్తున్నారు.

పెట్రోలు ధర లీటర్10 పైసలు పెంపుదల

న్యూఢిల్లీ, ఆగస్టు 16— పెట్రోలు ధర లీటరుకు సుమారు 10 పైసలు పెంచడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

మంత్రివర్గం ఈ నిర్ణయాన్ని నేడు చేసింది.

అయితే, కిరోసిన్, డీజెల్ ఆయిల్, కుకింగ్ గ్యాస్ ధరలు పెంచకూడదని నిశ్చయించింది.

ముడి పెట్రోలు ధర పెరిగిన వ్యత్యాసం పెట్రోలు ధర ప్రభుత్వం పెంచింది.

శ్రీ హక్సర్ ఢిల్లీ పయనం

ఢాకా, ఆగస్టు 17— ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రత్యేక దూత శ్రీ పి. ఎన్. హక్సర్ బంగ్లాదేశ్ నాయకులతో చర్చలు ముగించుకొని నేడు ఢాకానుంచి బయలుదేరి ఢిల్లీ వెళ్ళారు.

ఆంధ్ర సమస్యపై చర్చలు

(1 వ పేజీ తరువాయి)

మామూలు ప్రజా ప్రభుత్వం ఏర్పడడానికి కేంద్రం ఇష్టపడుతున్నదని ఆయన చెప్పారు.

తీర్మానాన్ని వర్ల వాడు ఆమోదించాడు.

ఈ తీర్మానాన్ని రాజ్యసభ లోగడే ఆమోదించింది.

ప్రస్తుత పరిస్థితిలో రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన కొనసాగించు ఒక్కటే మార్గమని శ్రీ పంత్ అన్నారు. అందరూ కాకపోయినా, కనీసం తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాలలో మెజారిటీ ప్రజలకు అంగీకారయోగ్యమైన పరిష్కారం కనుగొనగలమన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

గతాన్ని మరచిపోయి పరస్పరం అనుమానాలు లేకుండా వుండాలని ఉభయ ప్రాంతాల వాయకులకు ఆయన విజ్ఞప్తి చేశారు వారు కనీసమర్యాద.

అంగీకార పరిష్కారాన్ని కనుగొనాలని కోరారు.

రాష్ట్రపతి పాలన శాంతి భద్రతలను కాపాడడానికేగాక, అభివృద్ధి కార్యక్రమాలకు ఊపు ఇవ్వడానికి కూడానని మంత్రి చెప్పారు.

ప్రతిపక్షాల విమర్శ

ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలన కొనసాగించు ప్రతిపక్ష సభ్యుల తీవ్ర విమర్శకు గురైంది.

తిరిగి ప్రారంభమైన చర్చలో పాల్గొంటూ, రాష్ట్ర కాంగ్రెసువారు తీవ్రంగా విమర్శించారు. ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపక్ష సభ్యులు కోరారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ రామ్ అవతార్ శాస్త్రి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేయడమే ఆ రాష్ట్ర సమస్యలకు పరిష్కార మార్గమని చెప్పారు. రాష్ట్ర పరిస్థితులను కాపాడాలని, రాష్ట్రంలోని పెనుకదలిన ప్రాంతాల అభివృద్ధికి పూర్తి అవకాశాలకు హామీగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ కె. సూర్యనారాయణ మాట్లాడుతూ, రాష్ట్రంలో కమ్యూనిస్టుపార్టీ ఆందోళనలను ప్రారంభించడాన్ని విమర్శించారు. అటువంటి ఆందోళనలు ప్రజలకు కష్టాలు తెచ్చిపెడతాయని ఆయన అన్నారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ జానకీరామరావు మాట్లాడుతూ, రాష్ట్ర సమస్యకు సరియైన పరిష్కార మార్గం కాదన్నారు. కేంద్ర పాలన కొనసాగింపువల్ల సమస్యలు పెరుగుతాయి.

జనతాదళ్ సభ్యుడు శ్రీ జగన్నాథరావు తోషి ప్రసంగిస్తూ, అసెంబ్లీని వెంటనే సమావేశపర్చాలని కోరారు. ఉభయ ప్రాంతాల ప్రజల కోర్కెను అమలు పరచే, దేశం తల్లక్రిందులు కాదన్నారు. రాష్ట్రపతి పాలన పొడిగింపు పరిష్కారమార్గం కాదన్నారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ మల్లికార్జున్ మాట్లాడుతూ, ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల ప్రజలు విభజన కోరుతున్నారన్న కనీసం అందరూ గుర్తించేవరకూ రాష్ట్రపతిపాలన పొడిగించినా తాను ఆందోళన పడనన్నారు.

డి.ఎం.కె. సభ్యుడు శ్రీ ఇ ఆర్. కృష్ణన్ ప్రసంగిస్తూ, ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని అధికార పార్టీయే ప్రారంభించింది. అందువల్ల, అక్కడ జరిగిన ప్రభుత్వం ఆస్తుల నష్టం బాధ్యత ఆ పార్టీదేనన్నారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎం. ఆర్. గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, అయిదవ ప్రణాళికలో రాష్ట్రానికి కేటాయించిన మొత్తం దాదాపుగా అందక విస్మరించినట్లు అయిందని చేసేది మరేమీలేదా? "కాదు" అని రోహత్ మెహతా ఖండిస్తున్నారు. ఇందుకొసం అయన 473 పేజీల గ్రంథం వ్రాశాడు. దానిపేరు "ది పేమెంట్ ఎక్స్‌పెరియన్స్" (భారతీయ విద్యాభవన్, బొంబాయి—7. వెల: 32 రూపాయలు.)

ఏ దేశానికైనా మన ప్రమేయం తొలగిందడంమాత్రమే చేయగలడు. సత్య సందర్శనం. దాని అవరోహణమూతి ఎవరికీ వారు పాటించుకొనవలసినదే. ఇదే శ్రీ కృష్ణమూర్తి చింతన ప్రపంచంలో ని పరిష్కారం. నిజమైన అని శ్రీ మెహతా అంటున్నారు.

కడపజిల్లాలో భారీవర్షాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కడప, ఆగస్టు 17— కడచిన వారం పంచవర్షాల నుంచి కడప జిల్లాలో వర్షాలు లేవు. అయితే, ఇప్పుడు జిల్లా అంతటా వర్షాలు పడడంతో పంటలు మెడగుకాగల అవకాశాలు కనిపిస్తున్నాయి. రైతులు పనులు ప్రారంభించారు.

భారీవర్షాలు పడడంతో ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, రాయచోటి తాలూకాలలో సుమారుపదిమంది చెరువులకు గండ్లు పడినాయి.

ఆగస్టు 14 వ తేదీన జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకొన్న శ్రీ మణికుమార్ చెరువులను బాగుచేయించవలసిందిగా ఇంజనీర్లను ఆదేశించారు.

బావిలో యువతి శవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఖమ్మం, ఆగస్టు 17— ఖమ్మం జిల్లా పోలీసు సూపరింటెండెంట్ నివాస గృహం ఆవరణలోగల బావిలో ఒక యువతి శవం కనిపించిన మంగళవారంనాడు కనిపించింది.

ఇక్కడ ప్రయివేట్ కాలేజీలో ఇటీవలే డిమోనిస్ట్రేటరుగా చేరిన కుమారి నీహెచ్. ఉషగా ఆమె గుర్తించబడింది. ఆమె ఎం. ఎస్. సి. కనిపించబడ.

మరణించిన యువతి కనిపిన కొంది రోజులుగా సూపరింటెండెంట్ ఇంటిలో నివసిస్తున్నది.

ఆమె ఆత్మహత్య చేసికొనేటట్టు అనుమానిస్తున్నారు.

సమాచారం అందిన వెంటనే వరంగల్ రేంజ్ పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ టి. పిన్నయ్య దర్యాప్తు కొసం వచ్చారు.

దర్యాప్తుకోసం హైదరాబాదుకి శవాన్ని అప్పగించారు.

రైల్వే లైన్‌కు గండి

కర్నూలు, ఆగస్టు 17—దక్షిణమధ్య రైల్వేలోని నికిందరాబాద్-గుంటూరు సెక్షన్‌లోగల మార్కాపురం-మహాజానిపురం మధ్య భారీవర్షాల కారణంగా రైల్వే లైనుకు గండిపడింది.

నిన్న ఉదయంనుంచి అక్కడ రైల్వే లైనుపైనుంచి నీరు ప్రవహిస్తున్నది.

ఈ గండి కారణంగా బెంగళూరు—సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్‌ను నిన్న ఉదయం నరసరావుపేట నిలిపివేశారు.

ఆగిపోయిన ఈ రైలులో జనసంఘ్ నాయకుడు శ్రీ జాన్ పాండు వున్నారు. ఆయన హైదరాబాద్ వెళ్ళవలసివుంది.

తర్వాత ఆయనను కాజీపేట్ తీసుకువెళ్ళారు.

ఖమ్మం పట్టణంలో కుమారి ఉష మృతి

డి. ఐ. జి. శ్రీ ఎరడె ప్రాథమిక దర్యాప్తు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 16— ఖమ్మం పట్టణంలో, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఇంటి ఆవరణలో వున్న బావిలో కనుగొనబడిన కుమారి ఉష అప్పారావు మృతి చెందిన పరిస్థితులను దర్యాప్తు జరుపుతున్న రాష్ట్ర వేర విభాగం గూఢచారిశాఖ ప్రధానాధికారి ఆదేశించింది.

ప్రభుత్వం ఆదేశంపై డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ (క్రైమ్స్) శ్రీ కె. ఎరడె సంఘటన జరిగిన ప్రాంతానికి వెళ్ళి ప్రాథమిక పరిశీలన జరిపివచ్చారు.

శ్రీ ఎరడే నేడు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఆమె "ఉపిరాడక" మృతి చెందినట్లు డాక్టర్ల శవ పరీక్షలో వెల్లడైనట్లు తెలియజేశారు.

సంగ్రహ వార్తలు

అంతర్రాష్ట్ర గజదొంగ అరెస్టు

గుల్బర్గా, ఆగస్టు 16— మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, మైసూరు రాష్ట్రాలలో దొంగతనాలు చేస్తున్న అంతర్రాష్ట్ర గజదొంగ దత్తసింగ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అతని నుంచి దేశవాళీ పిస్టల్, పిస్తోల్ దొరికాయి. వీటిని స్వాధీనం చేసుకున్నారు.

రాజస్థాన్ ప్రభుత్వ ఉద్యోగుల సమ్మె విరమణ

జైపూర్, ఆగస్టు 16 — కడచిన 37 రోజులుగా సమ్మె చేస్తున్న రాజస్థాన్ ప్రభుత్వోద్యోగులు సంప్రతింపుల ద్వారా పరిష్కారం కుదిరిన పరిణామంగా నిన్న సమ్మె విరమించారు. రాష్ట్ర ప్రభుత్వం, ఉద్యోగుల నాయకుల మధ్య మొన్నరాత్రి జరిపిన అనంతరం నిన్న ఉదయం పరిష్కారం కుదిరింది.

బోనస్ చట్టం

న్యూఢిల్లీ, ఆగస్టు 16— బోనస్ చెల్లింపు సవరణ చట్టాన్ని రాజ్యసభ ఆమోదించింది. 1972 సంవత్సరానికి 8.33 శాతం బోనస్ చెల్లించాలనే నిబంధన వుంది.

బెలూచిస్తాన్ మాజీ గవర్నరు అరెస్టు

న్యూఢిల్లీ, ఆగస్టు 16— బెలూచిస్తాన్ మాజీ గవర్నరు, నేషనల్ అవామీ పార్టీ నాయకుడు శ్రీ గౌస్‌బక్ బిజెంజోను, బెలూచిస్తాన్ మాజీ ముఖ్యమంత్రి అతావుల్లా మెంగల్‌ను, రాష్ట్ర అవామీగ్ నాయకులు శ్రీ మర్రిని అరెస్టు చేసినట్టు పాకిస్తాన్ రేడియో వెల్లడించింది.

ఈ విషయం ప్రస్తుతపు బెలూచిస్తాన్ ముఖ్యమంత్రి ప్రకటించారు.

ఢిల్లీలో ఏడులక్షల అపహరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 16— కడచిన సంవత్సరం అమెరికా—72 (ప్రకటిన క్యాషియరేనని చెప్పుకొంటూ ఢిల్లీ (క్రైమ్)లో అక్రమంగా 7.8 లక్షల రూపాయలు తీసుకొన్నారు.

ఈ కేసును పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అర్పికిరిలో పోలీసుల కాల్పులు

బెంగుబూరు, ఆగస్టు 16— అర్పికిరిలో పోలీసు స్టేషనుకి ప్రవేశించడానికి ప్రయత్నించిన 2000 మంది జనసమూహాన్ని చెదరగొట్టడానికి పోలీసులు కాల్పులు జరిపారు. 12 మంది గాయపడ్డారు. ఒకరు పరిస్థితి ఆందోళనకరంగావుంది.

కొత్త ఇంగ్లీషు పుస్తకం

శ్రీ జిడ్డు కృష్ణమూర్తి చింతన

"నేతి" "నేతి" అని ప్రతి దాన్ని తిరస్కరించడం తప్ప శ్రీ జిడ్డు కృష్ణమూర్తి చింతనలో మరేమీ లేదా? తన తార్కికవాద బలంతో మనల్ని అడుగు తర్వాత అడుగు వెయిస్తూ కొండ కొన వరకు తీసుకువెళ్ళి అక్కడ అగాధం అంచున విస్మయాయంగా, గందరగోళంలో, అయోమయంలో వదలిపెట్టడంతప్ప ఆయన చేసేది మరేమీలేదా? "కాదు" అని రోహత్ మెహతా ఖండిస్తున్నారు. ఇందుకొసం ఆయన 473 పేజీల గ్రంథం వ్రాశాడు. దానిపేరు "ది పేమెంట్ ఎక్స్‌పెరియన్స్" (భారతీయ విద్యాభవన్, బొంబాయి—7. వెల: 32 రూపాయలు.)

ఏ దేశానికైనా మన ప్రమేయం తొలగిందడంమాత్రమే చేయగలడు. సత్య సందర్శనం. దాని అవరోహణమూతి ఎవరికీ వారు పాటించుకొనవలసినదే. ఇదే శ్రీ కృష్ణమూర్తి చింతనా ప్రపంచంలో ని పరిష్కారం. నిజమైన అని శ్రీ మెహతా అంటున్నారు.

రాశిఫలం

18_8_1973 శనివారం

శ్రీ ప్రమాదీచ శ్రావణ బహుళ తిథి. శనివారం. రేవతి నక్షత్రం. రోజంతా శుభదినమే.

మేషం: పాడావిడి లేకుండా పనులు నిర్వహిస్తారు. ఈ రోజు పిల్లలకు చెప్పుకోవడం. పరోపకారం కొసం బందువులను పిలిచే వాడు రాడు. అనవసర ఖర్చులు మీ పనులలో చేరి నష్టాలు తరిగిస్తారు.

వృషభం: అశాంతికరమైన రోజు. వృత్తిలో పొరపాటుగా ఉంటుంది. డబ్బు గురించి పెద్దగా ఇబ్బంది వుండదు. అయినా, మనశ్శాంతి ఉండదు. అనుమానమూ. ఎవరో ఒకరు కాకాపెడుతూ ఉంటారు.

మిథునం: వివాదాలకు దిగి శేవగాళ్ళు, రాజకీయ కొట్లాడిబ్బు చేతికిరాదు. వచ్చిన డబ్బును మీద కర్చుంతగా ఆ ఖర్చుంద లేదు. ఒకరిని మర్యాదా గౌరవాలు. మరొక దరిని తప్పనిసరి అవసరాలు అందోళన పెడుతుంది.

కర్కాటకం: పైన పెట్టుకొన్న బాధ్యతలను దారిలోపల కుండా నిర్వహించడంలో చాలా చిక్కులు ఎదురౌతవి. అయినా, ఎలాగో నిర్వహించగలుగుతారు. పనుల్లో మిత్రులవుతారు.

సింహం: ఇది పరీక్షాసమయం. మీరు ఓర్పుతో రోజు నెట్టుకుపోవడం మంచిది. ఈ రోజు కొత్త చిక్కులురావు. డబ్బును ఖర్చుచేసే విషయంలో అధిప్రాయ భేదాలు వస్తవి. వృత్తిలో ఇబ్బంది.

కన్య: మీతోపాటు మీకు సహాయం చేస్తున్నవారిని ఏమరకుండా, హెచ్చరికతో కనిపెట్టి వుండండి ఈ రోజు వృత్తిలో నష్టపడతారు. పని పేస్తువులు తిరిగి వస్తవి.

తులా: ఈరోజు అనుకూలమయిన రోజుగా కనబడదు. ఒక్కసారి ముందుకు పొదాం. మీలో ఆలోచన ఎక్కువవుతూ వుంటుంది. ఆరోగ్యం అంతగా సరిగా వుండదు. ఆహారం సహించదు.

వృశ్చికం: ఈరోజు వృత్తి, ఉద్యోగాలలో లాభం వుండదు. ధనాదాయం వాగావే వస్తుంది. చెయ్యవలసిన ఖర్చులు చాలా వుంటవి. మధ్యాహ్నం తరువాత ఆరోగ్యంలో చిక్కులు కనబడుతవి.

ధనుస్సు: ఈరోజు బాగా, హుషారుగా వుంటుంది. ఇంటి లో ఖర్చుల బెడద లెక్కువ. ముఖ్యంగా తిండికి సంబంధించిన ఖర్చులే ఎక్కువ. ఆరోగ్యం వుండదు. బంధువుల దాన్యాలు దొస్తవి.

మకరం: ఈ రోజు మీకు విజయవంతంగా వుంటుంది. డబ్బు తృప్తికరంగా సంపాదిస్తారు. పాటవారిలో మర్యాదలు సంపాదించుకొంటారు. భూములు మొదలయినవి సంపాదించుకొంటారు. గెలుస్తారు.

కుంభం: మీకు శ్రమపడవచ్చు. అంతమాత్రంతో ఇబ్బందిలేదు. పేదీలతో మైత్రి వ్యవహారాలతో ఎదుటివారిని ఇబ్బందిపెట్టడం పనికిరానివి. వృత్తిలో అదాయం తృప్తికరంగా వస్తుంది.

మీనం: ఈ రోజు మీకు డబ్బు విషయంలో అనుకూలత ఎక్కువ. అయినప్పటికీ, మీ వల్లనుంచి డబ్బు సహాయం పొందడానికి కొందరు మీ చుట్టూ ఈల్లాగ మసుదుతారు.

—"మిహిరశ్రీ"

ఇన్‌స్పెక్టర్ విక్రం

"పాదలమధ్య సవ్వడి"

రాష్ట్రంలో మరికొన్ని చోట్ల స్వాతంత్ర్యదినోత్సవాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయవాడ, ఆగస్టు 17— పట్టణంలో మొన్న స్వాతంత్ర్య దినోత్సవాలు వైభవంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేటు భవనాలపై జాతీయ జండాలను ఎగురవేశారు. పోలీసు పెరేడ్ గ్రౌండ్స్‌లో జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. కె. సరోయా జాతీయ పతాకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 77 మంది స్వాతంత్ర్య యోధులకు ఆయన తామ్ర పత్రాలను బహూకరించారు. జనాభా లెక్కల సేకరణలో ఉత్కృష్టమైన కృషి చేసిన వారికి పతకాలను అందజేశారు.

స్వాతంత్ర్యోద్యమం గురించి స్థానిక విజయటాకీస్‌లో చిత్రం ప్రదర్శన జరిగింది. తర్వాత జిల్లా కలెక్టరు నాయకత్వాన అదికారులు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళి రోగులకు పండ్లు పంచిపెట్టారు.

లయన్స్ క్లబ్ సభ్యులు క్లబ్ అధ్యక్షుడు శ్రీ ఎం. కృష్ణ నాయకత్వాన గుర్నాథపాడి ఆసుపత్రి, చిల్డ్రెన్ హోం, స్థానిక జైలుకు వెళ్ళి అక్కడి పేదలకు పండ్లు, బిస్కట్లు పంచిపెట్టారు.

కాననపత్యుడు డాక్టరు వి. చక్రధరరావు పట్టణంలోని పలుచోట్లలో జాతీయ పతాకాలను ఎగురవేశారు.

రాజమండ్రి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, ఆగస్టు 17— స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మొన్న ఇక్కడ పలుచోట్ల బహిరంగ సభలు జరిగాయి. వివిధ ప్రదేశాలలో జాతీయ జండాలను ఎగురవేశారు.

కోర్టు ఆవరణలో జిల్లాజడ్జి శ్రీ వి. సేతు మాధవరావు, బార్ అసోసియేషన్‌లో శ్రీ పి. ఎస్. శర్మ, సబ్‌కలెక్టరీ కార్యాలయంలో శ్రీ జి. నిరంజనరావు, మునిసిపల్ ఆఫీసులో శ్రీ వెంకటాచలం, రెవిగ్రాఫ్ ఆఫీసులో శ్రీ వి. ఎస్. కె. మోహనరావు, తూర్పుగోదావరి జిల్లా వెహికిల్ మోటార్ వర్కర్స్ యూనియన్ ఆఫీసు వద్ద మాజీ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు, ప్రైవేట్‌బ్యాంకువద్ద శ్రీ వి. కనకరాజు, మూడవటౌన్ పోలీసు స్టేషన్ వద్ద శ్రీ ఎ. ఆంజనేయులు, దాంబర్ ఆఫీసుల శ్రీ బి. వి. స్వామి త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించారు.

కాకినాడలో

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, ఆగస్టు 17— స్థానిక వి ఆర్. ప్రభుత్వ కళాశాల ఆవరణలో జిల్లా కలెక్టరు శ్రీ పి. ఎస్. రంగాచారి మొన్న జాతీయ జండాను ఎగురవేశారు.

ఈ సందర్భంగా అయన ప్రసంగిస్తూ, తూర్పుగోదావరి జిల్లాలో ఈ ఏడాది 50 శాతం భూములలో మేలుజాతి వరివంగడాలు సాగుచేసినట్టు తెలిపారు. షెడ్యూలుకులాలు, గిరిజనులు రదితర వెనుకబడిన వర్గాల వారికి మంజూరుచేసిన 4001 ఇళ్ళకుగాను ఇప్పటికే 3200 ఇళ్ళను నిర్మించినట్టు కూడా ఆయన చెప్పారు. కుటుంబ నియంత్రణ కార్యక్రమాలలో జిల్లాకు ప్రథమ స్థానం లభించిందని తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు 106 మంది స్వాతంత్ర్యయోధులకు తామ్ర పత్రాలు బహూకరించారు.

జాతీయ పొదుపు పథకం గురించి ప్రజల దృష్టిని ఆకర్షించే విధంగా కలెక్టరు నాయకత్వాన పెరేడ్ గ్రౌండ్స్‌నుంచి ప్రధాన తపాలా కార్యాలయం వరకు పాదయాత్ర జరిగింది.

పెద్దాపురం ట్రాఫిక్ సూపర్‌వైజర్ శ్రీ వై. కె. రామయ్య, కాకినాడ పోస్టల్ సూపరింటెండెంటు శ్రీ రామప్రసాదరావు కలెక్టరుకు పెద్దాపురం, పోస్టల్ ఆఫీసులు చూపించారు.

తర్వాత కలెక్టరు స్థానిక యువక కేంద్రంలో జరిగిన ఉత్సవంలో కూడా పాల్గొన్నారు.

ఉదయం కాకినాడ లయన్స్ క్లబ్ సభ్యులు, లయన్ లేడీస్, ప్రభుత్వ అనాథాశ్రమంలో నివారికి మిఠాయిలు, తువ్వాళ్ళు పంచిపెట్టారు.

కాళహస్తి

కాళహస్తి, ఆగస్టు 17— శ్రీకాళహస్తి మునిసిపల్ జయరామరావుపార్కులో ఉదిత వరణమందిర నూతన భవనానికి మాజీ అధ్యక్షులు శ్రీ మాదవరావు ప్రారంభోత్సవం జరిపారు. మాజీ వైస్-చైర్మన్ శ్రీ పల్లిపల్లి రెడ్డి అధ్యక్షతవహించారు. స్పెషల్ ఆఫీసరు, కమిషనరు శ్రీ ఎ. రామచంద్రరావు వారికి, సభ్యులకు స్వాగతం తెలిపారు.

ప్రభుత్వంలో ఆఫీసు భవనంపై జాతీయ పతాకావిష్కరణ శ్రీ రామచంద్రరావు జరిపారు. కొండమిట్టగాండ్ల పీఠిలో ఎలక్ట్రిక్ మంచినీటి కుళాయికి ప్రారంభోత్సవం జరిపారు.

కోవూరులో పాద యాత్ర

కోవూరు, ఆగస్టు 17— స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కోవూరు సమితి ఆవరణలో బి. డి. ఓ శ్రీ ఎం. యానాది జాతీయ జండాను ఎగురవేశారు.

స్థానిక విద్యాసంస్థలు, ప్రభుత్వ హాస్టళ్ళు, సందర్శకులు కార్యాలయాలపై కూడా త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జాతీయ పొదుపు ఉద్యమం ప్రచారం నిమిత్తం బి. డి. ఓ. నాయకత్వాన పాదయాత్ర జరిగినది.

తర్వాత సమితి అధ్యక్షుడు శ్రీ కె. వెంకట్రామారెడ్డి తుమ్మగుంటకు చెందిన 72 మంది హరిజనులకు ఒక్కొక్కరికి పంచ రూపాయల చొప్పున పంచిపెట్టారు. ఇళ్ళ నిర్మాణానికి ఈ సొమ్ము వినియోగిస్తారు. తుమ్మగుంటలో పాఠశాలకు కూడా ఆయన ప్రారంభోత్సవం చేశారు. సర్పంచ్ శ్రీ కృష్ణ ప్రసాద్ స్వాగతం పలికారు.

జాంద్రపేట

జాంద్రపేట, ఆగస్టు 17— స్థానిక పట్టణీకన్న, మీరకజాగూడు, ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు శ్రీ జి. వి. కృష్ణ జాతీయ పతాకను, బాలభట పతాకను ఆవిష్కరించారు.

కావలి

స్వాతంత్ర్య దినోత్సవందాడు కావలి సిండికేటు బ్యాంకువారు బహిరంగ కార్యాలయ

రావ్రపతి పోలీసు పతకాన్ని పొందిన హైదరాబాద్ పోలీసు పక్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్. రాజమల్లారెడ్డి

చెందిన, కూరగాయలు, చేపలు తినబండారాలు, తదితర వస్తువులు అమ్ముకొని జీవించే 22 మందికి నాలుగు కాతం వడ్డీతో 2500/- అప్పుగా మంజూరుచేశారు. ఈ కార్యక్రమానికి మాజీ మున్సిపల్ కౌన్సిలరు, కావలి మర్చంట్సు అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ నూనె మల్లిఖార్జున్యం అధ్యక్షత వహించారు.

బ్యాంకులు ఇంకా ఇతోధికంగా పేద ప్రజానీకం అవసరాలు తీర్చేందుకు ముందుకు రావాలని కోరుతూ, జిల్లాపు భారతి లెక్చరిస్టు శ్రీ యం. నటరాజన్, శ్రీ రాధాకృష్ణమూర్తి, పట్టణ వ్యాయవాదులు శ్రీ వి. వి. నరసింహాచార్యులు, శ్రీ శేషగిరి సుందరరామశర్మ ఉపన్యసించారు. బ్యాంకు మేనేజరు శ్రీ కె. వి. వెంకట రమణయ్య మాట్లాడుతూ, బ్యాంకు ఈనాడిచ్చినమొత్తమేకాక, గతంలో 30వేల వరకు బహిరంగవర్గాలవారికి అనేక రూపాలలో కావలి బ్యాంకు అప్పులు ఇచ్చినదని తెలిపారు.

నరసాపురం

23వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఇక్కడ తాలూకా ఆఫీసు ఆవరణలో రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ పి. సామయ్య జాతీయ పతాకావిష్కరణ కావించారు. ఐదు పిల్లలకు మిఠాయి పంచారు. మునిసిపల్ స్వంతభవన ఆవరణలో స్పెషల్ ఆఫీసరు శ్రీ ఎస్. ఎస్. రామకృష్ణారావు మునిసిపల్ ఎలిమెంటరీ పాఠశాలవద్ద జరిగిన కార్యక్రమంలో మాజీ మునిసిపల్ చైర్మన్ శ్రీ చెరుకూరి లక్ష్మణరావు, స్థానిక కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు లిమిటెడ్ డైరెక్టరు శ్రీ దాంబాటి సత్యనారాయణ జాతీయ పతాకావిష్కరణకావించారు. స్థానిక హైస్కూల్లో పాఠశాల, శ్రీ యర్రమిల్లి నారాయణమూర్తి కళాశాలలో కూడా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి.

అమలాపురం

అమలాపురం, ఆగస్టు 17 — పెద్దప్రైవేట్ సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు సమర్థవంతంగా స్వాతంత్ర్యదినోత్సవాలు జరుపుకున్నాయి.

తాలూకాపోలీసుపై ఆర్. డి. ఓ. శ్రీ ఎస్. పి. హెచ్. కృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

మునిసిపల్ ఆఫీసుపై శ్రీ ఆర్. రామారావు పతాకాన్ని ఆవిష్కరించారు. లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్ కూడా ఉత్సవాలు జరుపుకొన్నాయి. పొయంత్రం పసుత రచయితల సంఘం కవి సమ్మేళనం జరిపింది.

సల్లగొండ

జిల్లా వెనుకబడిన తరగతుల సంఘ కార్యాలయంలో 27 వ స్వాతంత్ర్య వార్షికోత్సవం ప్రహ్మాండంగా జరుపుకొన్నారు. జిల్లా కాంగ్రెసు కార్యదర్శి మనోహర జాతీయ పతాకం ఆవిష్కరించారు. ఈ ఉత్సవానికి స్థానిక కాపనవర్యుడు శ్రీ వి. వావరావు, స్వాతంత్ర్య సమరయోధులు, కాంగ్రెసు కార్యకర్తలు, ఎస్. జి. ఓ లు, ఇతర పురప్రముఖులు హాజరయారు.

కర్నూలులో

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, ఆగస్టు 17 — స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా మొన్న ఇక్కడి పెరేడ్ గ్రౌండ్స్‌లో జిల్లాకలెక్టరు శ్రీ టి. ఎస్. ఆర్. రావు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు.

దుర్భిక్ష సహాయ కార్యక్రమాల క్రింద జిల్లాలో సుమారు రెండు కోట్లు వ్యయం చేసినట్టు అయన పేర్కొన్నారు.

హరిజన, గిరిజన సంక్షేమానికి గైకొన్న చర్యలను వివరిస్తూ 8211 కుటుంబాలకు నివేశన స్థలాలక్రింద 554 ఎకరాలు పంచిపెట్టినట్టు, 150 మంది విద్యుద్యోగ గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయులకు, 53 మంది సెకండరీగ్రేడ్ టీచర్లకు ఉద్యోగాలు ఇచ్చినట్టు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ పోలీసు దళం ఇచ్చిన గౌరవ వందనాన్ని స్వీకరించిన అనంతరం 58 మంది స్వాతంత్ర్య యోధులకు తామ్ర పత్రాలు బహూకరించారు.

జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ ఎమ్ లక్ష్మీకాంతరెడ్డి ప్రసంగిస్తూ దేశం ప్రస్తుతం దరద పెళ్ళగుపడు, పేదరికం కోరతనం ఎదుర్కొంటుందని ప్రధాని అన్నారు.

నాల్గు సంవత్సరాల అనంతరం ఇప్పుడు వర్షాలు పడినాయని ఇది భవిష్యత్తుకు శుభ సూచనమని అన్నారు.

పతాకావిష్కరణోత్సవ సభకు పెద్ద సంఖ్యలో స్త్రీలు, పురుషులు, బాలురు హాజరైనారు.

66 మంది స్వాతంత్ర్యయోధులకు తామ్ర పత్రాలు లభించాయి. వారిలో మాజీ ఉప ముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి కూడా వున్నారు. కాని, ఆయన తామ్ర పత్రాన్ని స్వీకరించడానికి నిరాకరించారు.

ప్రత్యేకరాష్ట్రవాదులు ఈ సభను బహిష్కరించారు.

జిల్లా కాంగ్రెసు ఆఫీసులో శ్రీ పి. రామయ్య అధ్యక్షతన స్వాతంత్ర్యదినోత్సవం జరిగింది.

నమాదార శాఖ స్టిబినేసను నిర్వహించింది.

పెద్దాపురం

పెద్దాపురం, ఆగస్టు 17— భారత స్వాతంత్ర్యదిన 26వ వార్షికోత్సవం మొన్న ఇక్కడ జరిగినది రెవిన్యూ డివిజనరి ఆఫీసు ఆవరణలో ఆర్. డి. ఓ. శ్రీ బి. నీరా స్వామి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

పట్టణంలోని అనేక వర్తక, వాణిజ్య కేంద్రాలలో ప్రభుత్వ-ప్రయివేటు కార్యాలయాల భవనాలపైన వివిధ విద్యా, వైద్యాధిక రాజకీయ, సాంఘిక సంస్థల భవనాలపైనకూడా జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

శ్రీకాకుళం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాకుళం, ఆగస్టు 17— ప్రజల కడగండ్లను తీర్చడంలో ప్రభుత్వంలో సహకరించవలసిందని, మాటికి రెండు నుంచి మూడు రూపాయల బారం తీసుకు, పనిహీనమైన దరలపై వంటదారి, అహోరాత్రాలను నష్టాలు చేయవలసిందని స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో శ్రీ కాకుళం జిల్లా కలెక్టర్ శ్రీ షడక్షోత్తమ నాయుడు మొన్న జిల్లాలోని వర్తకులు, మిల్లర్లకు విజ్ఞప్తిచేశారు.

అలా చేయకపోతే అనవసర సమస్యలు సృష్టించే వర్తకులపై ప్రభుత్వం కఠిన చర్యలు గైకొనవలసివస్తుందని అయన హెచ్చరించారు.

లఘు పరిశ్రమలు ప్రారంభించడానికి జిల్లా కలెక్టరేట్‌లోని ప్రత్యేక విభాగంతో సంప్రతించవలసిందిగా జిల్లాలోని నిరుద్యోగ విద్యావంతులకు ఆయన విజ్ఞప్తిచేశారు.

అధికధాన్యోత్పత్తికి కష్టించి పనిచేయవలసిందని రైతాంగానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

కొందరు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన తరువాత 36 మంది స్వాతంత్ర్య యోధులకు తామ్రపత్రాలు బహూకరించారు.

స్వాతంత్ర్యయోధుల తరపున ప్రభుత్వానికి శ్రీ టి. వై. కాత్రు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎర్రగుంట్లలో సిమెంట్ ఫ్యాక్టరీ స్థాపన

కడప స్వాతంత్ర్యోత్సవ సభలో కలెక్టర్ ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కడప, ఆగస్టు 17— సమాజంలో వివిధ వర్గాలకు అర్థవంతమైన ప్రయోజనాలు కలగడానికి ప్రభుత్వం జిల్లాలో తలపెట్టిన ఆర్థిక కార్యక్రమాలను విజయవంతంచేయడానికి చిత్తశుద్ధితో ప్రయత్నించవలసిందని కడపజిల్లా కలెక్టర్ శ్రీ సుశీల్‌కుమార్ స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

ప్రభుత్వ కార్యక్రమాలను అమలుపరిచే విషయం ప్రభుత్వయంత్రాంగం చురుగ్గా చిత్తశుద్ధితో పాటుపడేటట్టుచేయడం నాధ్యమన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తంచేశారు.

ఎర్రగుంట్లలో సిమెంటు ఫ్యాక్టరీని నెలకొల్పడానికి సిమెంట్ కార్పొరేషన్ నిర్ణయించిందని ఆయన ప్రకటించారు.

త్వరలో ప్రారంభిక సర్వే పూర్తి అవుతుందని కూడా శ్రీ సుశీల్‌కుమార్ అన్నారు.

సభలో పరిషత్ చైర్మన్ శ్రీ ఆర్. సూర్యనారాయణరెడ్డి, స్వాతంత్ర్యయోధుడు శ్రీ ఆర్. సీతారామయ్యకూడా ప్రసంగించారు.

కడప జిల్లాకు చెందిన 56 మంది స్వాతంత్ర్యయోధులకు జిల్లా కలెక్టరు తామ్ర పత్రాలు బహూకరించారు.

ఉపాధ్యాయులు, కొందరు ఉద్యోగులకు సెన్సస్ మెడల్స్ బహూకరించారు.

పెరేడ్ గ్రౌండ్‌కు జిల్లాకలెక్టర్ రాగానే పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఎస్. పి. ద్వివేది స్వాగతం చెప్పారు

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన తరువాత పోయిన పోలీసు దళం సమర్పించిన గౌరవ వందనం స్వీకరించారు.

జిల్లాలో విద్యాసంస్థలన్నీ స్వాతంత్ర్యోత్సవాలు జరుపుకొన్నట్టు ఇక్కడకు సమాచారం అందింది.

నెల్లూరులో పాదయాత్ర

జాతీయ పొదుపు ఉద్యమం ప్రచారం నిమిత్తం స్వాతంత్ర్య దినోత్సవందాడు జిల్లాకలెక్టర్ శ్రీ హెచ్. కె. జాలు నాయకత్వాన పాదయాత్ర జరిగింది. కలెక్టరు కార్యాలయంనుంచి ఈ యాత్ర ప్రారంభమయ్యింది.

సోంపేటలో జై ఆంధ్ర జండాల ఆవిష్కరణ

సోంపేట, ఆగస్టు 17 — పట్టణంలోని అన్ని కూడలిలలో మొన్న జై ఆంధ్ర ప్రదేశ్ నాయకులు ప్రత్యేకాంధ్ర పతాకాలను ఎగురవేశారు.

శ్రీయుతులు టి. మోహన్‌రావు, డి. యర్రయ్యవర్మ, బి. రామమూర్తినాయుడు, ఎ. దాలిబాబు, బి. లక్ష్మీనారాయణ, దండదాసి, కె. భీమారావు తదితరులు రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపట్ల నిరసన తెలిపారు.

తాడిమళ్ల మోడరన్ రూఫింగ్ కంపెనీ

ద్వితీయ వార్షిక సభలో డి. ఆర్. ఓ. ప్రశంస

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 17— అయిదు వేల మంది పేదలు వెనుకబడిన తరగతులకు జాడిమళ్లలో నెలకొల్పిన మోడరన్ రూఫింగ్ ప్రైవేట్ లిమిటెడ్ జీవనోపాధిని కలిగిస్తున్నదని, 1974 సంవత్సరంలో ఉత్పత్తిని రెండింతలకు పెంచాలనని మొన్న రాత్రి ఇక్కడ జరిగిన ద్వితీయ వార్షిక సభలో మేనేజింగ్ డైరక్టర్ శ్రీ కె. రామారావు స్వాగతం చెబుతూ వెల్లడించారు.

